

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 10 ఆగస్టు 2025

పేజీలు 10






- గిరిజనుల పిల్లలను పాఠశాలలకు పంపాలి
- వివిధ చట్టాలపైన గిరిజనులకు అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

## ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌళిక సదుపాయాలకు

# రూ.75 కోట్ల కేటాయింపు

ప్రభుత్వం చేపట్టే పథకాలను గిరిజనులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.

గిరిజనులకు ఎలాంటి సమస్య వచ్చినా కలెక్టర్ కార్యాలయంలో నన్ను స్వయంగా కలవవచ్చును జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గిరిజనులు తమ పిల్లలను తప్పక చదివించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక డిఆర్డీఏ సమావేశపు హాల్ నందు నిర్వహించిన ప్రపంచ ఆవాసీ దినోత్సవ వేడుకలలో చిత్తూరు నగర పాలక సంస్థ మేయర్ ఆముద, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ లతో కలసి జిల్లా కలెక్టర్ ముఖ్య అథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన గావించి, అల్లూరి సీతారామరాజు చిత్రపటా నికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, అంతర్జాతీయ ఆవాసి దినోత్స వం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతోందన్నారు ఆదివాసి సమాజాన్ని నేటి కీ అనేక సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. మారు మూల గిరిజన తండాలకు విద్యుత్తు, రహదారి సదుపా యాలు సరిగా ఉండటం లేదు నిరక్షరాస్యతకు తోడు డిజిటల్ ఉపకరణాలు, ఇంటర్నెట్ సదుపాయాలు లేక పోవడం వాటిని ఎలా ఉపయోగించాలో మిగతా 4లో..

# విద్యతోనే ఉన్నత శిఖరాలకు..

ఎస్టీల కొరకు ప్రత్యేక జాబ్ మేళా ఏర్పాటు చేస్తాం.. తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** సమాజంలో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళేది విద్య ఒక్కటే అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు శనివారం ఉదయం స్థానిక గిరిజన సంక్షేమ భవన్ లో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గిరిజనలు అంటే ఒక ప్రత్యేక భావన ఉంటుందని, వారందరికీ కూడా ఒక ప్రత్యేకమైన కట్టుబాట్లు, ఆచారాలు, అలవాట్లు ఉంటా యని, ఇక్కడున్నవారందరికీ ఒక ప్రత్యేకత ఉంటుందని మీరు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించిన మీతో పాటు మీ సంప్రదాయా లను, కట్టుబాట్లను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. మారుతున్న పరిస్థితుల్లో వేగవంతమైన ప్రపం చంలో అవన్నీ ఈ నాటికి కూడా ఉన్నాయంటే విశేషమన్నారు. నృత్యాలలో కూడా లంబాడా, బంజారా, వివిధ రకాల నృత్యాలు ఉన్నాయని వేషధారణ కొన్ని చోట్ల ఇంకా ఇప్పటికీ ఆచరిస్తున్నారని తెలిపారు. గిరిజనులు తినే ఆహారం చాలా పౌష్టికమైనదని ఈ నాటికి చాలామంది డాక్టర్లు దానిని గుర్తించి ఇప్పుడు సుగర్, బీపీ, ఇతర ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చినా గిరిజనులుసహసిద్ధంగా, ప్రకృతిపరంగా పండేటటువంటి మిగతా 5లో..





8 లో

వైభవంగా శ్రావణ పౌర్ణమి

# గరుడసేవ



2 లో

అంతుపట్టని తెగుళ్లతో తలలు పట్టుకుంటున్న

# వరి రైతులు

## ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్‌కు రాఖీ కట్టిన ఎమ్మెల్యే డా.నెలవల

**నాయుడుపేట, మేజర్‌న్యూస్** అన్నా,చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కు రక్షాబంధన్ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ తన సోదరి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, ఆనందం గా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశా రు.అలాగే జనసేన వీర మహిళలకు, అక్కచెల్లెమ్మలు అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.





వాతావరణ మార్పుతో

# తీరంలో ఎగసి పడుతున్న అలలు

వివరాలు 2లో..

# ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ చెప్పారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సభలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తో పాటు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆదివాసీల సంక్షేమానికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఇటీవల పలు సంక్షేమ కార్యక్రమాలను ఆదివాసీల కోసం ప్రారంభించారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రవాణా సౌకర్యాలు లేని ఎన్నో ఆదివాసి గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఆయా ఆదివాసి ప్రాంతాలకు రహదారుల పనులు ప్రారంభమయ్యాయి అని చెప్పారు. వర్షాకాలం, శీతాకాలంలలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి వారికి కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇటీవల ఆదివాసి కుటుంబాలకు ఉచితంగా పాదరక్షలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో పాదరక్షలు పంపిణీ చేశారని పేర్కొన్నారు. ఆదివాసీల జీవనోపాధి సంస్కృతి అభివృద్ధికి కట్టుబడి ఉన్న పవన్ కళ్యాణ్ స్థానికంగా తయారు చేసే వస్తువులు హస్తకళలకు సరైన ధరలు రావాలని అందుకు తాము అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. శ్రీకాకుళంలో ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో స్వయంగా ఆదివాసి చిత్రికలను ప్రోత్సహించారన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గిరిజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు ఆదివాసి మహిళలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## చండీ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** తాతయ్య గుంట గంగమ్మ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఆరణి కి ఆలయ ఈ వో జయకుమార్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ తరువాత ఆలయం లో శ్రావణ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన చండి హోమంలో అయన పాల్గొని గంగమ్మ ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు రాజా రెడ్డి, నైనార్ మహేష్ యాదవ్ తదితరులు వున్నారు.



## వాతావరణంలో మార్పుతో తీరంలో ఎగసి పడుతున్న అలలు

**వాకాడు, మేజర్ న్యూస్** గత రెండు రోజులుగా వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోవడంతో ఆకాశం' నల్లని మబ్బులతో మేఘావృతమై తుంపర్ల వర్షంతోపాటు సముద్ర తీరం భీకరమైన శబ్దాలతో అలలు ఎగసి సడుతున్నాయి. ఈ క్రమంలోనే శనివారం వాకాడు మండలం తూపిలిపాళెం సముద్ర తీరంలో అరుదైన వాతావరణం నెలకుని ఉంది. వాతావరణ మార్పులతో కొన్ని సమయాల్లో సముద్రం దాదాపు 30 మీటర్లు వెనుక్కు వెళ్లడం.. రెండు, మూడు గంటల తరువాత సముద్రం సాధారణ స్థితికి చేరుకోవడం భయాందోళన కల్గిస్తుంది. దీంతో సమీప తూపిలిపాళెం, కొండూరుపాళెం, అంజలాపురం, దుగ్గరాజపట్నం, శ్రీనివాసపురం, పంబలి, ఓడపాళెం, వైట్కుప్పం, మొనపాళెం, చినతోట, పూడిరాయిదొరువు, పూడికుప్పం, నవాబుపేట మత్స్యకార గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడైన తుఫాన్, అల్పపీడనం, అలాగే ప్రకృతీ వైపరీత్యాల సమయాల్లో ఇలాంటి సంఘటనలే చోటు చేసుకుంటాయని స్థానికులు' 'అంటున్నారు. ఈ నెల 13న బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పాడే అవకాశం ఉందని, దీని ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. అలలు ఉధృతంగా ఎగసి పడడం ఏ ఉప ద్రవం వచ్చి పడుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

# గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు వైద్య ఆరోగ్య పరీక్షలు డాక్టర్ వినయ్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులందరికీ వైద్య, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన గర్భవతులు అందరూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. అలాగే మండల ఆరోగ్య విద్యాధికారిని రాజేశ్వరి మాట్లాడుతూ గర్భవతులు ప్రతి నెల వైద్య పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని కోరా రు. అంగన్వాడీ కేంద్రం నుంచి పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. 108 వాహ నాన్ని గర్భవతులు కాన్పుకు విని యోగించుకోవాలన్నారు. నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు ప్రతి గర్భిని స్త్రీ నాలుగో నేల మొదటి వారంలో వేసుకోవాలని అన్నారు. గర్భవతుల్లో రక్త హీనత నివారణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ అమ్మని, సూపర్వైజర్ పంకజ, ఎంఎల్ హెచ్పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరాజుల స్వామి ఉత్సవాలకు పటిష్టమైన భద్రత - సీఐ

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం పావనాయుడుపేట గ్రామంలో వెలసిన శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజులు స్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఏర్పేడు పోలీస్ స్టేషన్ సీఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పెట్రోలింగ్ నిర్వహించాము. తిరునాళ్లలో అనుమానస్పదంగా ఎవరైనా ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియపరచాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు పోలీసు స్టేషన్ సీఐ శ్రీకాంత్ రెడ్డి, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## అగ్రహారం గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం అగ్రహారం గంగమ్మ దేవస్థానం వద్ద భక్తులు విశేషమైన పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమికి ఎంతో విశిష్టత ఉంది. ఈ పౌర్ణమి సందర్భంగా బీపీ అగ్రహారం పెద్దగంగమ్మ ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు అర్చన అలంకరణతో పాటు విశేష పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్ సభ్యులు రాజ్కుమార్ ఆధ్వర్యంలో గోపూజ పూజ విశిష్టత తెలియజేశారు. అనంతరం ఆలయంలో గోవింద నామాలను పటిస్తూ ఆలయ పరిసరాలలో భక్తి భావాన్ని పెంపొందించారు అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామివారి రక్షణ కంకణాలు శ్రీ పద్మావతి అమ్మవారి సన్నిధానంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా పూజలు నిర్వహించిన మాంగల్య పసుపు దారాలు పంచముఖ రుద్రాక్షలు భక్తులకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో కందస్వామి శెట్టి, శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆరణి మురళీకృష్ణ రెడ్డి, జై బాలకృష్ణ ఆనంద రెడ్డి, తదితర భక్తులు పాల్గొన్నారు.



## బాలకృష్ణాపురం గ్రామంలో సామూహిక కావడి ఉత్సవాలు

**ఏర్పేడు, మేజర్న్యూస్ :** ఏర్పేడు మండలం బాలకృష్ణాపురం గ్రామంలో సామూహిక కావడి ఉత్సవం నిర్వహించారు. ఆడి మాసంలో బాలకృష్ణాపురం గ్రామస్తులు ప్రతి సంవత్సరం ఊరేగింపుగా తిరుత్తని క్షేత్రంకు వెళ్లడం ఆనవాయితీ. గ్రామంలో భక్తులు శనివారం నాడు కావలిలు మోసుకుని ఊరేగింపుగా వెళ్లారు. గ్రామ దేవతలకు మొక్కుబడులు చెల్లించుకుని తిరుత్తని సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి తరలి వెళ్లారు.



## శివయ్య సేవలో దేవాంగ సంఘం నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పులి రామ్ గోపాల్ ధర్మ పత్ని సుప్రజ, ములిముడి గ్రామస్తులు వియ్యంకుడు బట్ట వెంకటేశ్వర్లు భార్య పద్మావతి, పంచాయతీ రాజ్ ఏఈ. కుటుంబ సభ్యులతో కలిసి దేవస్థానంనకు విచ్చేశారు. వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువత అధ్యక్షులు పులి రామచంద్ర శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం శ్రీ మృత్యుంజయ సన్నిధానం వద్ద స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి,వేద పండితులు చేత ఆశీర్వదించి, స్వామివారు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# అంతుపట్టని తెగుళ్లతో తలలు పట్టుకుంటున్న వరి రైతులు

**వాకాడు, మేజర్ న్యూస్** సాధారణంగా వరి పంటలపై ఓ రెండు, మూడు రకాల తెగుళ్లు సోకడం అందుకు తగిన మందులతో నివారించుకోవడం సహజం. ఐతే ఈ ఏడాది వాతావరణంలో వచ్చి మార్పు అనాలో లేక విత్తనాల్లో నాణ్యత లోపం అనాలో తెలియదు గాని నేడు సాగులో ఉన్న వరి పంటలపై మామూలు తెగుళ్లుతోపాటు కొత్త కొత్త తెగుళ్ల సోకుతున్నాయి. 'దీంతో రైతులు వాటి' నివారణ కొరకు తలకు మించిన అప్పులు చేసి నానా రకాల పురుగు మందులు పిచికారి' చేస్తున్నారు. మండలంలో 13,500 ఎకరాల్లో 3800 మంది రైతులు సాగు చేపట్టారు. అందులో ఎంటీయు 1010 రకం వరిని 1878 ఎకరాల్లో సాగు



చేయగా, కెఎన్ఎం రకాల వరి 11,622 . ఎకరాల్లో రైతులు సాగు చేశారు. ఒక పక్క గత ఏడాది కాలంగా పండించిన ధాన్యానికి గిట్టుబాటు' ధరలు లేకపోగా మరో పక్క అంతుపట్టని తెగుళ్లతో రాబడి కన్నా పెట్టుబడులు అధికంగా పెట్టాల్సి వస్తుంది. గత రెండేళ్ళ కిందట ఎకరా సాగులో రైతులు ఖర్చులు పోను దాదాపు. ఎకరాకురూ.70 వేలు ఆదాయం కళ్ళజూశారు. కాని ఈ సారి కనీసం పెట్టిన పెట్టుబడులు రావంటూ రైతులు అబోదిబో మంటున్నారు. గత నాలుగు రోజులుగా ఎన్ను దశలో ఉన్న : పంటలపై 'కాఫీ కలర్ తోపాటు, పసుపు, ఎరుపు రంగులో ఓ వింతు తెగుళ్లు కంటికి కనపడకుండా గింజలకు సోకి పాలు పట్టకుండా చప్పరిచ్చేస్తుంది. దీంతో కంకులు కొన్ని రోజులు మామూలుగానే ఉంటూ తరకలుగా మారిపోతున్నాయి. అలాగే కొన్ని చోట్ల నాలుగు నెలలు గడుస్తున్నా ఇంత వరకు వెన్ను దశకు రాకపోవడం గమనార్హం. ఇలా రైతులు సతమతమవుతూ తలలు పట్టుకుంటున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పౌష్టికాహారం పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మాజీ ప్రోటీం స్పీకర్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. శనివారం మధ్యాహ్నం మాజి ఎంఎల్‌సి విఠపు బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ప్రజలలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ప్రధానంగా పనిచేసే సంస్థ అని అయితే గూడూరు జెవివి వాటితో పాటుగా సేవా కార్యక్రమాలు చేస్తూ 12 సంవత్సరముల నుండి ఆసుపత్రులలో నిరంతరాయంగా గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ, వికలాంగులకు కూరగాయలు గుడ్లు పంపిణీ చేయడం చాలా మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి. జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు చెంగయ్య, రెడ్డప్ప, వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచునారాయణ, పురుషోత్తమ రావు, రామమోహన్, సుమన్ రెడ్డి, రాదయ్య, శ్రీనివాసాచారి, అరుణ్ కుమార్, జగదీష్, రజనీ కాంత్, సుబ్బారావు, అశోక్, సాయి, బాబు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పంపిణీ



**కోట, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే ఎంతో ఉదార స్వభావంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మండలం లోని గూడలి గ్రామానికి చెందిన నిరుపేద గుంటక పెంచలయ్యకు 45 వేల రూపాయలు చెక్కును కోట మండల తెలుగుదేశం నాయకులు పలగాటి భాస్కర్ రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, కోకర్ల మధు యాదవ్,లుఅందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి, పాదర్తి కోటా రెడ్డి తదితరులు పాల్గొని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనిల్ రెడ్డి, అతని అనుచరులను కఠినంగా శిక్షించాలి

**– తిరుపతి జిల్లా ఎస్పీకి, కూటమి ప్రభుత్వానికి వాలముని విజ్ఞప్తి**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** దళిత బిడ్డ పవన్‌పై అనిల్ కుమార్ రెడ్డి అనే రౌడీ షీటర్, అతని అనుచరులు విచక్షణారహితంగా దాడికి గురి చేయడంతో పాటు సోషల్ మీడియాలో వైరల్ చేయడం దారుణమని, అలాంటి వ్యక్తి అయినా అనిల్ కుమార్ రెడ్డి అతని అనుచరులను కఠినంగా శిక్షించాలని తిరుపతి జిల్లా ఎస్పీకి కూటమి ప్రభుత్వానికి తిరుపతి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ వాల ముని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియాలో వైరల్ అయిన పవన్ పై జరిగిన దాడిని ఖండించారు. గత ప్రభుత్వంలో దళిత గిరిజన బిడ్డలపై అనేక దాడులు కు పాల్పడ్డారని బాధపడ్డారు. తిరుపతిలో భూమన కుటుంబం ఇంకా అధికారంలో ఉన్నట్లు ప్రవర్తిస్తున్నారని త్వరలో ఊచలు లెక్కబెడతారని హెచ్చరించారు. దళిత గిరిజన బిడ్డలపై దాడులు జరిగితే తాము ఊరుకునేది లేదని హెచ్చరించారు. పవన్ ను పట్టుకొని మూడు గ్రూపులు విచక్షణారహితంగా దాడులకు తెగబడటం దారుణమన్నారు. పవన్ ను అతి కిరాతకంగా దాడి చేసిన అనిల్ కుమార్ రెడ్డి అతని అనుచరులపై కఠినమైన చర్యలను తీసుకోవడంతోపాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు కూటమి ప్రభుత్వం ముందస్తు గా దళిత గిరిజన బిడ్డలకు అండగా ఉండాలని అన్నారు. అంతేకాకుండా పవన్ కు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం పోలీసులు అండగా ఉండాలని కోరారు. మరో పర్యాయం ఇలాంటి సంఘటనలు జరక్కుండా పోలీసులు ఎస్సీ ఎస్టీ బిడ్డలకు వారి కుటుంబ సభ్యులకు చేదోడు వాదోడుగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## చెంగాలమ్మ టెంపుల్ బ్రిడ్జి మీద ఇరువైపులా రాకపోకలు నిలిపివేయాలి : సిఐ ఎం మురళీకృష్ణ



**తడ, మేజర్‌న్యూస్:** శ్రీసిటీలో ఉన్న కంపెనీ లనుండి ఉద్యోగులను సూళ్లూరుపేట కు తీసుకువచ్చే బస్సు డ్రైవర్లు కు, బస్సు యజమానులకు ఆదివారం శ్రీ సిటీలో సూళ్లూరుపేట సీఐ ఎం మురళీకృష్ణ, శ్రీ సిటీ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సులూరుపేట సీఐ మాట్లాడుతూ ఉదయం 7నుండి రాత్రి 9 గంటలు మధ్య చెంగాలమ్మ గుడి వద్ద ఉన్న బ్రిడ్జి మీద ఇరువైపులా రాకపోకలు నిలిపివేయాలని తెలిపారు, పై విషయం ఇంతకు ముందు కూడా బస్సు యాజమాన్యానికి చెప్పడం జరిగిందని కొందరు దానిని అతిక్రమించు చున్నారని అవిధంగా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అలానే టౌన్ లో రోడ్డుకి ఇరువైపులా పార్కింగ్ చేయవద్దని, ఆలా చేస్తే రూ1000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమం లో తడ ఎస్సై కే కొండప్ప నాయుడు శ్రీ సిటీ ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి, శ్రీసిటీ సెక్యూరిటీ ఆఫీసర్ రమేష్, బస్సు యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో పౌర్ణమి పూజలు



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకుని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జగదీష్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోగిలేరు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన కేంద్ర బృందం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని కోగిలేరు గ్రామ సచివాలయాన్ని జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం అధికారులు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, పెన్షన్లు, స్వయం సహాయక సంఘాల రుణాల మంజూరుపై లబ్ధిదారులతో నేరుగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వం నుండి పలు పథకాల ద్వారా మంజూరు అవుతున్న నిధులు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయా అని ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన నిధులతో లబ్ధి పొంది సంతోషంగా ఉన్నారా స్వయంగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించడంతో ఉపాధి హామీ వేతన దారులు పనులు చేసుకోవడానికి కొత్తగా పనిముట్లు ఇవ్వాలని, దినసరి వేతనం పెంచాలని కోరడంతో వారి అభ్యర్థన మేరకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపనున్నట్లు కేంద్ర బృందం అధికారులు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయం లోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామపంచాయితీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన నిధులతో చేపట్టిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోగిలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు, జాతీయస్థాయి పర్యవేక్షణ కమిటీ అధికారులు సునీల్, మణికంఠన్, ప్రశాంత్, ఇంచార్జ్ ఎంపీడీవో శారదా దేవి, ఏపీవో మురుగేషన్, ఏపీఎం నీరజ, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, ఎంసీఓ సుధాకర్, సచివాలయ సిబ్బంది, నాయకులు నాగేశ్వరరావు, రామచంద్ర, బాలాజీ, శంకర్, పరమేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్రచికిత్సలకు 16 మంది ఎంపిక




**కుప్పం, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ వారిచే పిఇఎస్ హాస్పిటల్ వారి సహకారంతో పిఇఎస్ అర్బన్ హాస్పిటల్ నందు ఉచిత కంటి డయాబెటిక్ శిబిరం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ శిభిరానికి 100 మందికి పైగా హాజరు అయ్యారు.వారిలో 16 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సకు సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ మాట్లాడుతూ వృద్ధాప్యం, పౌష్టిక ఆహారలోపం మరియు అధిక సమయం మొబైల్ వాడటం వల్ల కంటి చూపు లోపించిన వారికి అదే విధంగా డయాబెటిక్తో బాధపడుతున్న వారికి వైద్యం చేయించాలనే సదుద్దేశంతో ప్రతి నెల రెండవ శనివారం పిఇఎస్అర్బన్ సెంటర్ లో క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు.అందులో భాగంగా శనివారం పిఇఎస్ వారి సహకారంతో శిబిరాన్ని ఏర్పాటుచేసి వైద్య పరీక్షలు చేసి తగు సూచనలు మందులు అందించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికీ లయన్స్ క్లబ్ డైరెక్టర్ అక్షయ స్కూల్ కరెస్పాండంట్ డా.శరవణన్ వారి కుటుంబ సభ్యులు భోజనాలు అందించారన్నారు.కుప్పం ప్రాంత ప్రజల మంచిని కోరుతూ ప్రతి నెల రెండవ శనివారం వైద్య సేవలు అందించాలానే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని కుప్పం ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్య కుప్పంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. సుదర్శన్ , కార్యదర్శి శివ , వైస్ ప్రెసిడెంట్ సెల్వం , సభ్యులు జయరాం నాయుడు , వెంకటస్వామి, డా. కృష్ణమూర్తి ,డా. వరదరాజులు , ఏకాంబరం, సతీష్, వైద్య సిబంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయంగా బ్యాడ్మింటన్‌లో గూడూరు వాసికి గుర్తింపు




**గూడూరు, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయంగా బ్యాడ్మింటన్‌లో గూడూరుకు గుర్తింపు తీసుకొచ్చిన చెయ్యనూరు సాయికుమార్‌కు సర్వత్రా అభినందనలు వస్తున్నాయి. అమెరికాలోని అట్లాంటా నగరంలో నిర్వహించిన జార్జియా స్టేట్ గేమ్స్ 2025 బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో చెయ్యనూరు అద్భుతంగా రాణించి రెండు విభాగాల్లో పతకాలు గెలుచుకున్నారు. బ్యాడ్మింటన్‌లో అనేక మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దిన కోచ్‌గా పేరుగాంచిన ఆయన, ఆటగాడిగా కూడా తన ప్రతిభను మరోసారి నిరూపించారు. ఈ పోటీల్లో మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో భారతదేశానికి చెందిన "చెయ్యనూరు" అమెరికా పౌరురాలు అనన్య కోలిపాకతో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. మెన్స్ డబుల్స్ విభాగంలో చెయ్యనూరు సాయి కుమార్, లిథువేనియాకు చెందిన క్లాడీజస్ కసిన్స్కిస్ తో కలిసి హెూరా హెూరీగా పోరాడి కాంస్య పతకం దక్కించుకున్నారు. సాయికుమార్ శిక్షణ ఇస్తూనే స్వయంగా కోర్టులోకి దిగడం, రెండు విభాగాల్లో మెడల్స్ సాధించడంతో క్రీడాలోకం అభినందనల జల్లులు కురిపిస్తున్నారు.


### NOTICE

I, Panchanam Hemamalini, aged about 28 years wife of J.Lokesh, Hindu, residing at D.No.5-57/a, Marlabanda Village, Kasiralla Post, Yadamari Mandal, Chittoor Dist. AP do hereby solemnly affirm and state as follows:

1. I am the Deponent herein and residing in the above address
2. I submit that in my Aadhar Card No.4488 7978 6943 and SSC Certificate issued by the Board of Secondary Education, My full surname with name was included as PANCHANA, HEMAMALINI.
3. I Submit that in the Government DIET, Certificate issued by Deputy Commissioner, for Govt. Examinations, my name without full surname was included as P.HEMAMALINI. Therefore, both the names with full surname i.e., PANCHANAM HEMAMALINI and P.HEMAMALINI are one and the same and belongs to my names.
4. I submit that in my Educational record my father's name with spelling was recorded as P.VARADARAJULU. but in the said Govt. Diet Certificate, my father's name with spelling was included as P.VARADHARAJULU. Both the said names with spelling i.e., P.VARADARAJULU and P.VARADHARAJULU are spelt with one and the same person belongs to my father's names. Therefore, I am making this declaration.

Signed by
P.Hemamalini



### చిత్తూరు నగర పాలక సంస్థ

**వేలం నోటీస్**

**ఆర్.ఒ.సి.నెం.3853/ఎ-/2023**

చిత్తూరు నగర పాలక సంస్థకు సంబంధించిన వివిధ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఖాళీగా ఉన్న ఈ దిగువ తెలిపిన షాపు రుసుములను నిర్ణయించిన నెలసరి అద్దెపై వాపసు చేయని గుడ్‌విల్ పద్ధతిపైన తేది:20.08.2025 ఉదయం 11:00గంటలకు చిత్తూరు నగర పాలక సంస్థ కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించవలెను.

| వ. నెం. | షాపింగ్ కాంప్లెక్స్ పేరు | షాపు రూము నెం. /కేటగిరి | ప్రస్తుత మార్కెట్ విలువ నెలసరి అద్దె రూ. | సమర్పించ వలసిన సాల్వెన్సీ |
|---|---|---|---|---|
| 1. | ఎ.ఎస్.ఎం.షాపింగ్ కాంప్లెక్స్ | క్రింది షాపు రూములు నెం.47 | 9500/- | రూ.1,00,000.00 |
| 2. | ఎ.ఎస్.ఎం.షాపింగ్ కాంప్లెక్స్ | మొదటి అంతస్తునందలి ఖాళీగా వున్న షాపు రూములు: 65,76 | 4,500/- | రూ.1,00,000.00 |
| 3. | ఎ.ఎస్.ఎం.షాపింగ్ కాంప్లెక్స్ | క్రింది షాపు రూములు నెం.13,14 | 6,500/- | రూ.1,00,000.00 |
| 4. | జైహింద్ షాపింగ్ కాంప్లెక్స్ | షాపు రూములు నెం.11 | 10,500/- | రూ.1,00,000.00 |
| 5. | జైహింద్ షాపింగ్ కాంప్లెక్స్ | షాపు రూములు నెం.9,10, 11,12,13,14,15,16 | 3,600/- | రూ.1,00,000.00 |
| 6. | ఫిష్ మార్కెట్ | షాపు రూములు నెం.3, 6, 7, 8, 9, 10, 11, 14, 15, 16, 17, 18, 19, 21, 22, 23, 24 & 25 | 2,500/- | రూ.1,00,000.00 |

ఆసక్తి గల పాటదారులు బహిరంగ వేలమునకు డిపాజిట్ మొత్తము తేది:19.08.2025 సాయంత్రం 4.00 గంటలలోపల 4 నెలల నెలసరి అద్దె డిపాజిట్‌గాను మరియు 6 నెలల అద్దె వాపసు చేయని గుడ్‌విల్ మొత్తముగా వేలము నిర్వహించబడును. సాల్వెన్సీ సర్టిఫికేట్, ఆధార్ కార్డ్ మరియు ఫోటో అందజేయవలెను.

1. నిర్ణయించిన ధరావతు మొత్తమును నగర పాలక సంస్థ కార్యాలయ ఖజానాలో గాని కమీషనరు వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
2. నిర్ణయించిన సాల్వెన్సీ / బ్యాంకు గ్యారెంటీ సమర్పించవలయును. మరిన్ని వివరములకు నగర పాలక సంస్థ కార్యాలయు పని వేళలలో రెవిన్యూ విభాగము నందు రెవిన్యూ అధికారి వారిని సంప్రదించవచ్చును.

సం/- **కమీషనర్, చిత్తూరు నగర పాలక సంస్థ**

# ఎస్సీ, ఎస్టీ, కాలనీల్లో మౌలిక సదుపాయాలకు రూ.75 కోట్ల కేటాయింపు

(మొదటిపేజీ తరువాయి)

తెలీకపోవడం వంటి సవాళ్లు ఉన్నాయి. ఆదివాసి యువత తమ సంప్రదాయ సాంస్కృతిక మూలాలకు క్రమంగా దూరమవుతున్నారు. జిల్లాలో 60,000 జనాభా గిరిజనులు ఉన్నారని తెలిపారు. సుమారు 600 నివాస ప్రాంతాలలో మౌలిక వసతులను గుర్తించడం జరిగిందని తెలిపారు, ఎస్సీ, ఎస్టీ, కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సుమారు రూ.75కోట్లు ఖర్చు పెడుతున్నాం. గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం అంంచే సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుకుని ప్రతి ఒక్కరూ అభివృద్ధి. చెందాలన్నారు. చిత్తూరు జిల్లాలోనే మొదటి సారిగా ఆర్ఓఎఫ్ఆర్ చట్టం 2006 ప్రకారం ఒక కమ్యూనిటీ క్లెయిం పరిధిలో బంగారుపాళ్యం మండలంలోని తుంబపాళ్యం గ్రామంలోని 50 మంది లబ్ధిదారులకు అటవీ ప్రాంతంలో గల చెరువులలో చేపల వేటకు అనుమతులు మంజూరు చేయడంవలన గిరిజన మత్స్యకారుల కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గిరిజనులకు ఎలాంటి సమస్య వచ్చిన కలెక్టర్ కార్యాలయంలో స్వయంగా నన్ను కలవవచ్చునని, మీ పిల్లలకు పాఠశాలలో,



వసతి గృహాలలో చదువుటకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరిజనులకు పిలుపునిచ్చారు. పలమనేరు నియోజక వర్గంలో సోమల మండలంలో, పెట్టూరు గ్రామపంచాయతీలోని ముచ్చుకాలవ 22మంది యానాది కుటుంబీకులకు ఆర్ఓఆర్ పట్టాదారు పాస్ పుస్తకాలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని పథకాలను గిరిజనలు ఉపయోగించుకోవాలన్నారు. అటవీ ప్రాంతంలో సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు మంజరు చేస్తామన్నారు. ఇంటి పట్టాలు లేని వారు గ్రామ సచివాలయంలో ఇళ్లపట్టాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తద్వారా ఇళ్ళులేని గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా ఇళ్లుపట్టాలు అందజేయడం జరుగుతుందన్నారు. గిరిజనులకు ఏ సమస్య ఉన్నా ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం అన్ని వేళల వారికి అండగా నిలుస్తుందన్నారు. ట్రైనీకలెక్టర్ నరేంద్ర పాడెల్ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిష్ వారిపై పోరాడడంలో గిరిజనుల పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు. గిరిజనులు సమాజానికి దూరంగా అడవుల్లో, కొండ, కోనల్లో ఉంటూ అభివృద్ధికి నోచుకోకుండా జీవిస్తుంటారని, గిరిజనలు అభివృద్ధి చెందుటకు వసతి గృహాలు, అంగన్ వాడి కేంద్రాల అందుబాటులో ఉన్నాయని, గిరిజనులు పిల్లలను బడికి పంపించి బాగా చదివించాలన్నారు. నగర పాలక సంస్థ మేయర్ ఆముద మాట్లాడుతూ గిరిజన ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్న ముఖ్యఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను, గిరిజన ప్రాంతాల్లో సీసీ రోడ్లు, నీటి ప్రాజెక్టులు అమలు చేస్తున్నారన్నారు. గిరిజనులు తమ పిల్లలందరిని తప్పక చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, జిల్లా కేంద్రంలో గిరిజన భవనం, స్టడీ సెంటర్ నిర్మించాలని తదితర అంశాలపై వారు ప్రసంగించారు. ప్రపంచ ఆవాసి దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా గిరిజన సహకార ఆర్థికసంస్థ ద్వారా వ్యవసాయ బోరు బావులకు విద్యుద్దీకరణ పథకము క్రింద ముగ్గురు గిరిజన లబ్ధిదారులకు రూ.2,20,29లు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమల, తవణంపల్లి మండలాల మధ్య ఉన్న ముచ్చకాలువలోని గిరిజన ప్రజలకు అడవి హక్కుల చట్టం- 2006 క్రింద చిత్తూరు జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 22మందికి 19.99 ఎకరాల భూస్వామ్య పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఎస్.మూర్తి, చిరంజీవి, కృష్ణ నాయక్, సుబ్బరాజు, ఆర్ముఘం, రాజశేఖర్, గిరిధర్, రా మాచారిమాలే గిరిధర్, మునీంద్ర నాయక్, కృష్ణనాయక్, జి.వి.రమణ, నారాయణ, డివిఎంసి సభ్యులు దేవరాజులు, రాజ్ కుమార్, బాబు, మునస్వామి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, గురుకుల పాఠశాల ఉపాధ్యాయరాలు గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో హైకోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి తుహిన్ కుమార్ శనివారం శ్రీకాళహస్తి ఈశ్వరుని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ డిప్యూటీ ఈఓ కృష్ణారెడ్డి స్వాగతం పలికారు. దక్షిణ గోపురం నుంచి ఆలయ మర్యాదలతో ఆయనను ఆలయంలో తీసుకెళ్లి స్వామి అమ్మవార్ల దర్శనం చేయించారు. మృత్యుంజయ మండపంలో వారికి స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందజేసి ఆలయ పండితులు ఆశీర్వచనం అందించారు.

## 16న కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఆడికృత్తిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో ఆగస్టు 16వ తేదీన ఆడికృత్తిక పర్వదినం జరగనుంది. ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.



## కాణిపాకం వరసిద్ధునికి రూ: 4లక్షలు విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్‌కి బెంగళూరుకు చెందిన సూర్య చంద్ర రూ.100,116,లు, తణుకుకు చెందిన లాలీయెహోంభీక ఫార్మా టెక్నోసర్వీసు రవిచంద్ర. బాలబాలాజీ గోసంరక్షణ ట్రస్టుకి 1,00,016 రూపాయలు, నిత్య అన్నదాన ట్రస్టుకి రూ.1,00,016లు, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.1,00,0 16లను వేరు వేరుగా మొత్తం రూ.4,00,064లు శనివారం ఉదయం సూపరడెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు వంటి వారి చేతులు మీదగా చెక్కు రూపంలో అందజేశారు. ఈ విరాళ దాతలకు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో వైభవంగా శ్రావణ ఉపకర్మ

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రావణ ఉపకర్మ- నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు శ్రీకృష్ణస్వామివారిని భూవరహస్వామి వారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంలతో అర్చకులు అభిషేకించారు. అనంతరం స్వామి వారికి నూతన యజ్ఞోపవీతాన్ని సమర్పించి, ఆస్థానం నిర్వహించారు. అటు తరువాత శ్రీకృష్ణ స్వామి వారు ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తిరిగి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పారు పత్తేదార్ హిమంత గిరి, అర్చకులు, ఇతర ఆలయ సిబ్బం తదితరులు పాల్గొన్నారు.





## శ్రీవారిని దర్శించుకున్న స్వచ్ఛంద్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో శ్రీవారిని స్వచ్ఛంద్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఏపీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీవారికి మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వచ్చాను. 10 కాలల పాటు చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనించాలని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొం అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందరికీ అందాలని కోరుకున్న. రాష్ట్రప్రజల సంక్షేమం పాలన అందించే శక్తిని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పీఎం మోదీకి శక్తిని ఇవ్వాలని కోరుకున్నానన్నారు.



# పశువుల బీడు, స్మశానం, చెరువు కబ్జా

### ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** కబ్జాకు ఏది కాదు అనర్హం అంటుంటారు. ఐతే ఒక పక్క పశువుల బీడును కస్జకు ప్రయత్నం, మరోపక్క స్మశాన వాటిక స్థలం కబ్జా, మరోపక్క ఏకంగా చెరువునే కబ్జా చేశారు. పంచాయతీ కేంద్రానికి దూరంగా ఉండటమే ఆ భూములకు శాపంగా మారింది. వివరాలిలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలం, యల్లకుంట్ల గ్రామపంచాయతీ చెడుగుట్లపల్లి మజారా యల్లకుంట్ల (చింతమాకులపల్లి)సర్వేనెంబర్ 325 సుమారు వంద ఎకరాల పైన పశువుల మేత బీడు కలదు. సదరు మేత బీళ్ళను చాలామం దొరికిన కాటికి దోచుకున్నారు. ఇదే అదునుగా భావించిన ఒక రైతు శనివారం జేసిబి సహాయంతో పశువుల మేత బీడును






చదును చేస్తుండగా గ్రామస్తులు అక్కడికి వెళ్ళి అడ్డుకున్నారు. అలానే అదే గ్రామంలో ఇంకో రైతు సర్వేనెంబర్ 327 నందు 7.5ఎకరాలు హిఃదూ స్మశాన వాటికను ఆక్రమించుకున్నాడని గ్రామస్తులు తెలియజేశారు. ఇవ్వన్ని ఒకలా ఉంటే గ్రామం సమీపంలో సర్వేనెబర్ 227, 228లో గల సిద్దప్ప చెరువును ఆక్రమించుకున్నారని గ్రామస్తులు వాపోయారు. ఇటువంటి ఆక్రమణలపై చౌడేపల్లి రెవెన్యూ కార్యాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారే గాని, పట్టించుకున్న దాఖలాలేదని, ఇకనైనా ఉన్నతాధికారులు సదరు భూములను సర్వేచేసి స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కొరుచున్నారు.



# విద్యతోనే ఉన్నత శిఖరాలకు



(మొదటిపేజీ తరువాయి)

చిరుధాన్యాలను సూచిస్తారన్నారు. చాలా మంది నేతలు సమస్యలు నా దృష్టికి తీసుకొచ్చారని ముందుగా ఈ భవనం నుండే మొదలు పెట్టడం జరుగుతుందని మరమ్మత్తులు నిర్మాణం కొరకు ప్రభుత్వం నుండి ఈ నెలాఖరులోపు ఇంకో రూ. 20లక్షలు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. తుడా చైర్మన్, కార్పొరేషన్ వారితో మాట్లాడి అదనంగా రూ. 10లక్షలు మంజూరు కోరడం జరుగుతుందన్నారు. జిల్లాలో కొన్ని మండలాల్లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చారని ఇంకా కొన్ని మండలాల్లో ఇవ్వాల్సిఉందని, గతంలో కూడా నాకు అనుభవం ఉందని గతం పాడేరులో 76 వేల ఎకరాలు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు 52 వేల మంది గిరిజన కుటుంబాలకు ఇవ్వడం జరిగిందన్నారు. మూడునాలుగు నెలల్లో దానికి ప్రత్యేకంగా తీసుకొని చేయడం జరుగుతుందన్నారు. జీ6కి సంబంధించి కొన్ని సమస్యలు చెప్పియున్నారని, ఇప్పటికే రుయా హాస్పిటల్ ఔట్ లెట్ పెట్టడం జరిగిందని, ఇంకోటి పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి వారి ఆధ్వర్యంలో షైనింగ్ స్టార్స్ అనే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మన జిల్లాలో ప్రతి మండలం నుండి అన్ని వర్గాలకు చెందిన వారిని గుర్తించి ఈ అవార్డ్సని అందజేస్తున్నామన్నారు. గిరిజన పిల్లలు ఎక్కువగా 10 చదివి ఐటీఐ చేస్తారని, ఇంటర్మీడియట్ దగ్గర ఆపేస్తుంటారని, తక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంచుకోబడుతున్నారని, చాలా తక్కువ మంది ప్రభుత్వ సంస్థలకు వెళ్తున్నారని, మన జిల్లాలో ఎన్నో పెద్ద పెద్ద పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఎస్టీల కొరకు ఒక ప్రత్యేకజాబ్ మేళాను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. హథీరాం బాబాజీ మఠం భూములు ఆక్రమణకు గురయ్యాయని వాటి పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని తొలగించి ఆక్రమణకు గురవ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆదివాసులు ఉన్న ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, హౌసింగ్‌లో ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఉపముఖ్యమంత్రి కూడా కొండ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు రోడ్లు వేయిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామ రాజు జిల్లా, పాడేరులో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారని, దాదాపు రూ. 450 కోట్లు రోడ్ల నిర్మాణం కొరకు వెచ్చించడం జరిగిందన్నారు. మన జిల్లాలో 1.42లక్షల మంది యానాదులు, 11 వేల మంది సుగాలీలు, 11 వేల మంది ఎరుకుల కులస్తులు, 6 వేల మంది నక్కల కులస్తులు కలిపి సుమారు 1.70 లక్షల మంది ఉన్నారన్నారు. 16 రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, 7 హాస్టళ్లు, గిరిజన పాఠశాలలు కూడా ఉన్నాయని, వీరందరికీ 1150 నుండి1600 రూపాయలు కాస్మెటిక్ ఛార్జ్ రూపాన అందిస్తుందన్నారు. ట్యూషన్ ఫీజ్ రీయింబర్స్మెంట్, ఉపకార వేతనం గిరిజన పిల్లలకు అందిస్తుందన్నారు. చదువుతున్న పిల్లలు ఎంతమంది ఉన్నా వారందరికీ ప్రభుత్వం తల్లికి వందనం అందిస్తుందన్నారు. డీఎస్సీ కోచింగ్ దాదాపు 75మందికి ఉచిత కోచింగ్ ఇప్పించడం జరుగుతుందన్నారు. గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు ప్రభుత్వం భవన నిర్మాణం కొరకు రూ. 3.5 కోట్లు మంజూరు చేశామని, చాలామందిలో నైపుణ్యం పెంచాలని చాలామందిని జర్మనీ పంపించే చర్యలు తీసుకుంటున్నామని, నేను జిల్లాకు వచ్చాక చాలా మంది యానాది కులస్తులకు గుర్తింపు కార్డులు లేవని గుర్తించడం జరిగిందని, గడిచిన సంవత్సరంలోనే సుమారు 12800 మందికి ప్రత్యేక డ్రైవ్ చేసి గుర్తింపు కార్డులు అందజేయడం జరిగిందన్నారు. సమాజంలో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళేది విద్య ఒక్కటే. ఏపి హస్తకళా కార్పొరేషన్ అభివృద్ధి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసులు అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కొండ ప్రాంతంలో ఉన్న ప్రతి ఆదివాసీ కుటుంబానికి రాష్ట ఉపముఖ్యమంత్రి వర్షాకాలం నేపధ్యంలో తన సొంత డబ్బులతో బెడ్ షీట్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మీరు తయారు చేస్తున్న వస్తువులను ఒక సరసమైన ధరలను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా పారితోషకం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజా సోము, గిరిజన సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కృష్ణ, బంజార సంఘం ప్రెసిడెంట్, తలుపుల మల్లికార్జున, యానాది సంఘం ప్రెసిడెంట్, గిరిజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సుమన్, వసంతమ్మ యానాది మహిళా సెక్రటరీ, రిటైర్డ్ డీఎఫ్ఓ భాస్కర్, టిటిడి ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గిరిజన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో వరి రైతులకు నష్టం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రైతులకు అకాల వర్షాలు వలన వరి పంటలు నూర్పిడికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అన్నదాతలు పొలాలు సాగు చేసి వరి పంట కోసే సమయానికి అకాల వర్షం వలన వరి పంటలు వాలిపోయి మొలకలు వచ్చే పరిస్థితి రావడం జరిగింది. తిరుపతి జిల్లా పలు ప్రాంతాల్లో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు మండలాలలో వరి పంట రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి రావడం జరిగింది. తొట్టంబేడు మండలం శాసన నాయుడు కండ్రిగ. కొనతనేరి, కనపర్తి, శ్రీకాళహస్తి మండలంలో చుక్కల నిడిగల్లు, అమ్మపాలెం తదితర ప్రాంతాల్లో వరి పంటలు వేసిన రైతులు పంట పొలాలు వర్షానికి భూమి మట్టానికి పడిపోయింది. వరి పంట పొలాలలో ప్రతిరోజు వర్షం పడడం వలన గింజలు మొలకలు వచ్చి కుళ్ళిపోతుంది. రైతన్నలు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వర్షం రోజు మార్చి రోజు రాత్రి వేళల్లో భారీగా పడుతుంది. ఈసారి వర్షాభావం అనుకూలించడం వల్ల వరిపైరు ఎత్తు పెరిగింది రైతన్నలు దిగుబడి కోసం అధిక మొత్తంలో మందులు పిచ్కారి చేసి పంటలు బాగా పండించారు. ఈ సీజన్లో రైతులకు దిగుబడి వచ్చే పరిస్థితి ఏర్పడింది. అకాల వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతినడం జరిగింది. ప్రభుత్వ వ్యవసాయ అధికారులు స్పందించి నష్టపోయిన రైతులకు పూర్తి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని రైతులు కోరుతున్నారు.



# కుంబాభిషేక వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరు మండలంలోని చెంబేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో శనివారం అంగరంగ వైభవంగా కుంబాభిషేకం మహోత్సవం నిర్వహించారు. కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, పార్థసారథి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి వేలూరు రమణయ్య, మల్లికార్జున్ రెడ్డి వట్టికుండల శేఖర్ నాయుడు, హరి నాయుడు సిద్దులు నాయుడు, కొప్పల తిరుమల ముసునూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను ఆదుకుంటా: ఎమ్మెల్యే పులివర్తి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మృతుల కుటుంబాలను అన్ని విధాలఆదుకుంటానని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శనివారం అనుపల్లిలో ఇటీవల మృతి చెందిన బొడ్డులోకయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు అనంతరం కొత్త వేపకుప్పంలో మృతి చెందిన సుబ్రహ్మణ్యం మృతదేహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జనార్ధన్‌చౌదరి, బొడ్డు మధురాయల్, మూర్తిరాయల్, నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, సురేంద్రనాయుడు, మాజీ ఎంపీపీ బిందు మాధవి, మాజీ ఎంపీపీ కేశవులు నాయుడు, ముని రామిరెడ్డి, రూపు రాయల్, మధుసూదన్ రెడ్డి, తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ప్రకాష్ యాదవ్, సిద్దయ్య యాదవ్, సోము రాయల్, బొడ్డు మునిరాజ రాయల్, నాగార్జున యాదవ్, చిట్టిబాబు రాయల్, సునీల్ యాదవ్, బండి రమణారెడ్డి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# రేపు శ్రీకాళహస్తిలో రెవెన్యూ సదస్సు, రెవెన్యూ సమస్యలు పరిష్కారం

## ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు సమస్యలు వివిధ రకాలు ప్రధానంగా రెవెన్యూ సమస్యలు తీర్చడానికి రెవెన్యూ సదస్సు సోమవారం ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో ప్రజలు నుంచి అర్జీలు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, డివిజన్ మండలాలు రెవెన్యూ అధికారులు, వివిధ డిపార్ట్మెంట్లు అధికారులు పాల్గొంటారని తెలిపారు. రెవిన్యూ సదస్సులో భూములు సమస్యలకు సంబంధించి అర్జీలు ఇస్తే పరిష్కారం చూపిస్తాం అని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ నందు సోమవారం 10 గంటలు సమయంలో కలెక్టర్‌తో కసి గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వారి రెవెన్యూ సమస్యలపై సోమవారం నాడు నిర్వహించే గ్రీవెన్స్ లో అర్జీలు రాసి ఇవ్వాలని వారి సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తారన్నారు. ప్రజల భూ సంబంధిత సమస్యలు తీర్చడానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో భూ సమస్యలు ఉన్న ప్రజలు పాల్గొని కలెక్టర్, రెవెన్యూ అధికారులకు అర్జీలు ఇవ్వాలన్నారు. ప్రజలు నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత రెవెన్యూ అధికారులు పరిశీంచి భూ సమస్యలకు పరిష్కారం చేస్తామని తెలిపారు.





## బోయకొండపై ఘనంగా చండీ హెూమం

**- పాల్గొన్న న్యాయమూర్తి పూర్ణిమాదేవి**

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం పై శనివారం పౌర్ణమి సందర్భంగా చండీ హెూమాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే ఉత్సవమూర్తి ముందు వేద పండితుల ఆధ్వర్యంలో భార్యాభర్తల సమక్షం నందు చండీ హెూమాన్ని నిర్వహించారు. పాకాల న్యాయమూర్తి పూర్ణిమ దేవి దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉప కమిషనర్ ఈవో ఏకాంబరం న్యాయమూర్తి పూర్ణిమ దేవి దంపతులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి అమ్మవారి దర్శనానంతరం చండీ హెూమంలో భాగస్వాములుగా చేసి వారికి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అర్చక అధికార సిబ్బంది సేవలందించారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**- మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్**



**కుప్పం, మేజర్‌న్యూస్:**ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా కుప్పం మున్సిపల్ బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆదివాసి సోదర, సోదరీమణులకు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలుగా పుట్టిన అనేక మంది ప్రముఖులుగా చరిత్రలో వారి కోసం కొన్ని పేజీలు కేటాయించుకున్నారని, అదే తరహాలో గిరిజన విద్యార్థులందరూ లక్ష్యాలు నిర్ణయించుకుని సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.అనంతరం ఆదివాసులు అనేక సమస్యలను రాజ్ కుమార్ దృష్టికి తీసుకో రాగా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి, కడ చైర్మన్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్య లను వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు.

## కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రావణాల పౌర్ణమి పూజలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి బజారు వీధిలో కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు శ్రావణాల పౌర్ణమి సందర్భంగా ఆర్యవైశ్యులు సామూహికంగా యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో నిర్వహిస్తారు. చాలా ముఖ్యమైన పర్వదినం 150 సంవత్సరాలకు ఒక్కసారి శ్రావణ మాసంలో శ్రవణా నక్షత్రం శనివారం వస్తుంది. ఈ కార్యక్రమం సరస సురేష్ దీక్షతులు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి దిండుకుర్తి సురేష్ ఫ్యామిలీ వారు ప్రసాద వినియోగము యజ్ఞోపవీతాలు వితరణ చేశారు.

## సూపర్ స్టార్ మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలు




**నాయుడుపేట, మేజర్ న్యూస్:** మనసున్న మారాజు సూపర్ స్టార్ ప్రిన్స్ మహేష్ బాబు అని అభిమాని జెమిని పేర్కొన్నారు. సూపర్ స్టార్ ప్రిన్స్ మహేష్ బాబు 50వ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు శనివారం సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు.సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని మేరీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు జర్నలిస్ట్ ఎన్.శ్రీనివాస్ జెమిని ఆధ్వర్యంలో ఘనంగా సూపర్ స్టార్ మహేష్ బాబు 50వజన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతం కేకు కటింగ్ చేసి పంచి చేపట్టారు.అనంతరం సుమారు 30మంది వృద్ధులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమాని జెమిని మాట్లాడుతూ మా హీరో మహేష్ బాబు చాలా దయగల హృదయం ఉన్న వ్యక్తి అని చాలా నిజాయితీపరుడు, కష్టపడి పనిచేసేవాడు. అతను దళపతి లాంటివాడు" అని పేద పిల్లల పట్ల మంచి మనసున్న మారాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహేష్ బాబు ఫ్యాన్స్ సభ్యులు తడుకు చందు, పునబాక శ్రావణ్ కుమార్,కప్పల రాజా,పునబాక కళ్యాణ్,పారిచర్ల చరణ్,లేబూరు మజ్ను, తదితరులు పాల్గొన్నారు..

## వైభవంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెంబేడు గ్రామంలో దళిత వాడలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గంగమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల సహకారంతో దాదాపు రూ.30లక్షల వ్యయంతో గంగ మ్మ నూతన ఆలయాన్ని నిర్మించారు. మూడురోజులుగా పురోహితులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు, కలశార్చన, హెూమాలు, విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహా మంగళ హారతి నిర్వహించారు. ఆలయ నిర్మా ణం కోసం స్థానికులు తమవంతు సాయం అందించారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. వేడుకల్లో పెద్దఎత్తున మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

# శ్రీకాళహస్తి పట్టణం రిపబ్లిక్ క్లబ్ ప్రెసిడెంట్గా బీజే ప్రసాద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో శ్రీకాళహస్తి పట్టణం రిపబ్లిక్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రిపబ్లిక్ క్లబ్ అధ్యక్షు లుగా డాక్టర్ బి.జె. ప్రసాద్ – కార్యదర్శిగా మన్మథ రావు ప్రమాణస్వీకారం చేశారు. శ్రీకాళహస్తి రిపబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాలతో శనివారం రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్ సహాయ సహకారంతో రిపబ్లిక్ క్లబ్ అధ్యక్షులుగా డాక్టర్ బి జే ప్రసాద్, కార్యదర్శిగా మన్మధ రావు, కార్యవర్గ సభ్యులు శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా బిజె ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల, కూటమి నేతలు సలహాలు సూచనలు మేరకు నూతన రిపబ్లిక్ క్లబ్ కార్యవర్గాన్ని అందరి ఆమోదంతో నియమించుకోవడానికి అవకాశం కల్పించారన్నారు. దీంతో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, టిడిపి నాయకులు గురప్ప శెట్టి, కాసరం రమేష్, కంటా రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వున్నానన్నారు. కాగా నూతన రిపబ్లిక్ క్లబ్ పదవీ ప్రమాణ స్వీకార మహెూత్సవంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెడ్డివారి గురువారెడ్డి, డాక్టర్ గుమ్మిడిపూడి దశ రదాచారి, కాసరం రమేష్, పేట బాలాజీ, మునిరాజ యాదవ్, చలపతి తదితరులు పాల్గొని శ్రీకాళహస్తి రిపబ్లిక్ క్లబ్ నూతన అధ్యక్షులుగా డాక్టర్ బిజే. ప్రసాద్,కార్యదర్శిగా మన్మధరావు,కార్యవర్గ సభ్యులుగా జి.కృష్ణ కుమార్, ఎం.దుర్గాప్రసాద్, వి.నరేంద్రబాబు, పి.రవీంద్రబాబు, పిబి పార్థసారథి, వి.మురళి నాయుడు, సి.మునికృష్ణారెడ్డి, వివిఎస్ ఎన్ ప్రసాద్, కే.చిరంజీవిలను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ సభ్యులు చిన్నా, అన్వర్ బాషా, టిడిపి నాయకులు శ్రీనివాసులు తదితరులు కూడా పాల్గొన్నారు.

## రుక్మిణి సత్యభామల వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:**



చౌడేపల్లి బజారు వీధిలో గల రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి శ్రావణమాసం మూడో శనివారం కావడంతో స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు అభిషేకాలను అలంకరణ గావించారు. అలంకార ప్రియుడు వేణుగోపాల స్వామిని అత్యంత సుందరంగాల గురించి వివిధ ప్రాంతాల నుంచి భక్తుల తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆదారెడ్డి పల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి శనివారం. పాలాభిషేకం తో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## కడుపు నొప్పితో విద్యార్థిని మృతి



**చౌడపల్లి రూరల్, మెజర్‌న్యూస్:** మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ కేతనపల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకున్నది. అమాస బాలసుబ్రమణ్యం గంగులమ్మల కుమార్తె రెడ్డీశ్వరి (15)కి విపరీతమైన కడుపు నొప్పి రావడంతో శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. కడుపు నొప్పి తీవ్ర రూపం దాల్చడంతో మెరుగైన వైద్యం కోసం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని పోగా చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో మృతి చెందినది. మృతురాలు చారాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నది. మృతురాలు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు గా విలపిస్తూ ఉన్న ఒక్క కుమార్తె చనిపోయింద, తమకు ఇంక ఎవరు దిక్కు తమ కుమార్తె బాగా చదువుకుని మమ్మల్ని వృద్ధాప్యంలో ఆదుకుంటుంది అని ఎన్నో ఆశలు పెట్టుకుని చనిపోవడం చాలా బాధాకరంగా ఉంది అని కన్నీరు మున్నీరై విలపించారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఉన్న ఒక్క కుమార్తె చనిపోయింది వీరి కుటుం బాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుకున్నారు.

## మాతమ్మ ఆలయంలో గురు పౌర్ణమి పూజలు



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయితీ శుద్ధగుంట గ్రామంలో వెలసిన మాతమానంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆరాధన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## తిరుమలలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకు న్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలు పల నారాయణ మీడియాతో మాట్లాడుతూ టీటీడీ చాలా అద్భుతంగా నిర్వహణ చేస్తోంది. దేశంలోనే టీటీడీ బోర్డు మొదటి స్థానంలో ఉంటుంది.భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. అదే తరహాలో ఆదాయం ఉంటుంది.సౌకర్యాలు భక్తులకు మెరుగ్గా కల్పిస్తున్న .కర్నాటకలోని ధర్మస్థలి ట్రస్ట్ ఒక కుటుంబం చేతిలో ఉంది. ధర్మస్థలి ట్రస్ట్‌కు ఏడాదికి రూ. 100 కోట్లు అధ్యాయం వస్తుంది. ఆ ట్రస్ట్ చైర్మన్‌ను ఎంపీగా కూడా నామినేట్ చేసే వేలు బీజేపీకి ఉంది. 500 మంది అమ్మాయిలపై అత్యాచారం చేసి అదే ట్రస్ట్ ఆవరణలో పూడ్చి పెట్టేసారు. ఈ అంశాన్ని ఓ స్కావెంజర్ భయటపెట్టడుం ప్రజలతో కలసి ఆందోళనకు చేపట్టారు. సీపీఐ అతను ఎంపీగా పోటీ చేయడానికి వీలు లేదని ట్రస్ట్ సభ్యులు అడ్డుకున్నారు.అయిన అతను పోటీ చేసేందుకు సాహసం చేస్తే.. 15 ఏళ్ల ఆ సీపీఐ కార్యకర్త కుమార్తెను రేప్ చేసి చంపేశారు.ధర్మస్థలి ట్రస్ట్ ను ప్రభుత్వం టేక్ ఓవర్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.వెంకటేశ్వర స్వామి వారి సాక్షిగా ప్రభుత్వానికి చిట్టశుద్ధి ఉంటే ట్రస్ట్ లో ఉన్న సభ్యులు, చైర్మన్ లను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.

## కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువు

**- వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత**

**- వైసిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కురుగొండ ధనలక్ష్మి**




నాయుడుపేట, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని వైసిపి మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, వైసిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కురుగొండ ధనలక్ష్మి అన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని వైసీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మహిళలకు మంచి చేస్తాం అని ప్రగల్బాల పలుకుతున్న కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది కూటమి పాలనలో మహిళలపై అగాయిత్యాలు పెరిగిపోయాయని తెలిపారు. కూటమి ప్రజా ప్రతినిధులు పరుష పదజాలంతో దూషిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.గత 13 నెలలుగా కూటమి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా, మాజీ మహిళా ప్రతినిధుల మనోభావాలు దెబ్బతీసేలా పరుష పదజాలంతో దూషిసున్నారన్నారు. త్వరలో గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అన్ని రకాల కేటగిరి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం వైసిపి మహిళా విభాగం రాష్ట్ర నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన కాకాణి పూజితను వైసిపి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి కురుగొండ ధనలక్ష్మి, నెల్లూరు జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ సునంద, వైసిపి సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్న శ్రీ, పలువురు మహిళా నేతలు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

# గిరిజనుల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకిటీల**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గిరిజనుల సంక్షేమం కూటమి ప్రభు త్వంతోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకిటీల తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజన గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని ఎస్టీల సంక్షేమానికి రూ. 8,159 కోట్లు కేటాయించిందని, గిరిజన గ్రామాల్లో విద్యుత్తు పునరు ద్ధరణ కోసం 84 కోట్లు, చెంచు గిరిజన గూడెంలో రూ.2.22 కోట్లతో పనులు చేపట్టారని, రూ.3.45 కోట్లుతో బీఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు, గిరిజనులకు న్యాయం చేసేందుకు రద్దయిన జీవో నెం.3 కు ప్రత్యామ్నాయంగా త్వరలో మరొక జీవో, బాబు జగ్జీవన్ రామ్ పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్, గిరిజనుల సొంతింటి కలను నెరవేర్చేలా



ఆదివాసీ గిరిజనులకు రూ. లక్ష, ఎస్టీలకు రూ.75 వేలు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఎస్టీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ వేతనాలకు రూ. 89 కోట్లు విడుదల చేసిందని,గిరిజన ప్రాంతాల్లో రూ.1,005 కోట్లతో 1,069 కి.మీ పూర్తి చేసిందని,ఎస్టీలకు స్వయం ఉపాధి యూనిట్లు పంపిణీ, అంబేద్కర్ విదేశీ విద్యా నిధి పథకం అమలుకు చర్యలు చేపట్టిందని, ఐటీడీఏల ద్వారా తాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని, గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, గిరిజన వర్గాల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ, గిరిజన గ్రామాల్లో కొత్త సచివాలయాలు ఏర్పాటు చేసి, వాటిని నాలెడ్జి హబ్‌గా తీర్చిద్దేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు.

## ఘనంగా గ్రంధోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న హజ్రత్ పీర్ సయ్యద్ షా అమానుల్లా ఖాద్రీ ఆవరణలోని హజరత్ దర్గాలో హజరత్ పీర్ సయ్యద్ యాఖూబ్ హజన్ అలి అరీఫుల్లాషా ఖాదరి 60వ గంథోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహిం చారు. దర్గా ముతవల్లి, ప్రభుత్వ ఖాజీ, హజరత్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదిరి ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ, కులమతాలకతీతంగా గంథోత్సవం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గురువులు, పీఠా ధిపతుల ఆధ్యాత్మిక బోధనలతో జీవితాన్ని సార్థకం చేసుకోవాలని ఆకాంక్షించారు. మతం కన్నా మాన వత్వం మిన్న అని గంథోత్సవంతో చాటుతున్నట్టు చెప్పారు. అనంతరం ముస్లింల ఆధ్యాత్మిక, భక్తి విన్యా సాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులందరికీ శాఖాహారం పంపిణీ చేశారు. పలువురు ముతవ ల్లీలు, పెద్దలు, దర్గా శిష్యులు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డికి బెయిల్ రావాలని రాజనాల బండపై పూజలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరు కావాలని కోరుతూ సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల పండుగగా వైకాపా ఆధ్వర్యంలో విశేష పూజలు 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైకాపా ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు, మండల అధ్యక్షుడు నాగభూషణం రెడ్డిలు మాట్లాడుతూ లిక్కర్ స్కామ్ లో ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ ఎంపీ పెద్దిరెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాబట్టి పెద్దిరెడ్డికి వెంటనే మంజూరు కావాలని భగవంతున్నీ వేడుకున్నట్లు వారు వివరించారు. అనంతరం ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, జంగాలపల్లి రమణ, శ్రీరాములు, శ్రీనివాసులు అనుప్రియ, హరీష్ రాయల్ ,మిద్దిన్ల శంకర్ నారాయణ, ఓబుల్ రెడ్డి, వెంకటేష్ రాజు, విశ్రాంత ఎంపీడీవో ముని కృష్ణయ్య, ఓబులేసు మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కోటా డీఎస్సీ పోస్టుల జాబితా విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మెగా డీఎస్సీలో క్రీడా కోటా ఉపాధ్యాయ పోస్టుల ప్రాథమిక జాబితాను శాప్ అధికారులు వెబ్ సైట్లో ఉంచారు. జిల్లాలో స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన అభ్యర్థులు శాప్ విడుదల చేసిన జాబితాలో ఏవైనా అభ్యంతరాలుంటే ఈ నెల 13 అర్ధరాత్రి 12 గంటల్లోపు తమ అభ్యంతరాలను తెలియజేయాల్సి ఉంటుంది. అభ్యంతరాలు పరిష్కరించిన అనంతరం తుది జాబితాను విద్యాశాఖకు పంపనున్నారు. ఇప్పటికే డీఎస్సీ క్రీడా కోటా అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తైన విషయం తెలిసిందే.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షాబంధన్ పలువురు మహిళలకు రక్షాబంధన్ ను, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షా బంధన్ తోబుట్టువులకు పవిత్రమైన పండుగ అని చెప్పారు. ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తుగా పేర్కొన్నారు. రాఖీ పండుగ శ్రావణ మాసంలో నిర్వహించడం అనవాయితీగా వస్తోందన్నారు. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుందని తెలిపారు. రాఖీ అంటే అర్థం రక్షణ అని చెప్పారు. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలని ఆకాంక్షించారు. అక్కా చెల్లెళ్లందరికీ ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## అక్కా చెల్లెమ్మలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి టిడిపి బూత్ కన్వీనర్ కల్లూరు శ్రీనివాసులు చిలమత్తూరు పంచాయతీ**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రక్షాబంధనం అనేది ఆత్మీయతలు, అనురాగాల పండుగ అని రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కుటుంబ అనుబంధాలకు, ఆత్మీయతలకు ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం ప్రధాన కార్యదర్శి కల్లూరు శ్రీనివాసులు అక్క చెల్లెమ్మలకుప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రక్షా బంధన్ స్ఫూర్తిగా సమాజంలోని ప్రతి ఆడపడుచుకు రక్షణగా నిలుద్దామని పిలుపు ఇచ్చారు. ఆడపడుచుల గౌరవాన్ని కాపాడేందుకు మనమందరం సంకల్పిద్దామని ప్రధాన కార్యదర్శి కల్లూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన నివాసం అక్క చెల్లెమ్మలతో రాఖీ కట్టించుకొని వారిని దీవించి రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ఆప్యాయతకు ప్రతిరూపం రక్షాబంధన్ అని ఆయన అన్నారు.మహిళలందరికీ చల్లని దీవెనలు, దేవుడి ఆశీస్సులు కలకాలం లభించాలని భగవంతుని కోరుకున్నట్లు తెలియజేశారు.

## పౌల్ట్రీ నిర్మాణం పనులు అడ్డుకున్న స్థానికులు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఉన్న మన్నేముత్తూరు చెరువు భూములను ఆక్రమించి ప్రభుత్వ అనుమతులు లేకుండా చేపడుతున్న పౌల్ట్రీ నిర్మాణ పనులను శనివారం నీటి సంఘం అధ్యక్షుడు, టిడిపి సీనియర్ నేత పాపాడి రాజగోపాల్ రెడ్డి అడ్డుకొని నిలిపివేశారు. సర్వే నంబర్ 34 -2 లో 0.70 ఎకరాలు, సర్వే నంబర్ 43-4లో 1 ఎకరం మొత్తం1.70 ఎకరాలు చెరువు భూములను ఆక్రమించి పౌల్ట్రీ నిర్మాణం చేస్తున్నట్లు ఆరోపించారు. అదేవిధంగా మరో మూడు ఎకరాలు చెరువు భూములను కూడా ఆక్రమించినట్లు ఆరోపించారు. నీటిపారుదల శాఖ నిబంధనలకు విరుద్ధంగా చెరువులో అక్రమంగా గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేయడం అన్యాయమన్నారు. చెరువులో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు వల్ల సాగునీటి సరఫరాకు ఇబ్బందులని వెల్లడించారు. చెరువుకు అడ్డంగా ఏర్పాటు చేసిన అక్రమ గ్రావెల్ రోడ్డు నిర్మాణం, అనుమతులు లేకుండా చేపడుతున్న పౌల్ట్రీ నిర్మాణం, పౌల్ట్రీ నిర్మాణం కోసం చెరువు భూములు ఆక్రమణ, పౌల్ట్రీ నిర్మాణం కోసం వ్యవసాయ భూములు మధ్య ఎత్తును పెంచడం, పౌల్ట్రీ లెవలింగ్ పనుల కోసం యంత్రాలతో చెరువులో మట్టి త్రవ్వకాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కు, స్థానిక శాసన సభ్యురాలకు ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు సన్నాడి వేణు రెడ్డి, వీఆర్వో వంశీ ఉన్నారు.




## యోగా సంఘం నూతన కమిటీ ఎంపిక

**- జిల్లా అధ్యక్షుడుగా డాలర్స్ దివాకర్ రెడ్డి ఏకగ్రీవం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా యోగా సంఘం నూతన కమిటీ ఎంపిక శనివారం నగర పరిధిలోని చెన్నారెడ్డి కాలనీ లిటిల్ స్టార్ స్కూల్లో యోగా సంఘం కార్యాలయంలో నిర్వహించారు. యోగా సంఘం జిల్లా అధ్యక్షుడుగా డాలర్స్ దివాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బి.రాజేష్ రాయల్, ప్రధాన కార్యదర్శిగా కే వెంకటరమణ, జాయింట్ సెక్రటరీగా మాధవి, కోశాధికారిగా సి రెడ్డి కుమార్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ గేయం ఆదర్శ్ సతీష్, సిహెచ్ మహేష్, పి.శ్రీధర్ ఆర్ అపర్ణ దేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. జిల్లా కమిటీ ఎంపికకు రాష్ట్ర యోగ సంఘం నుంచి అబ్జర్వర్గా అనంతపూర్ జిల్లా సెక్రెటరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన జిల్లా కమిటీకి అసోసియేషన్ సభ్యులందరూ అదే మనం తెలియజేశారు.

## 25వ వార్డులో కొత్త వీధి దీపాలు ఏర్పాటు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డులో ప్రజల విన్నపం మేరకు కౌన్సిలర్ అభ్యర్థి లోకేష్, టీడీపీ యువ నాయకులు హరి అధికారులతో మాట్లాడి కొత్త విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఎన్నో రోజులుగా పరిష్కారం కాని సమస్యను పరిష్కారం చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వార్డులో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తెస్తే వెంటనే పార్టీ పెద్దలు దృష్టికి తీసుకెళ్లి త్వరితాగతిన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## హక్కులను కాల రాస్తే ఖబర్దార్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాజ్యాంగ హక్కులను కూటమి ప్రభుత్వం కలరాజ్య ప్రయత్నం చేస్తుందని, తక్షణ విరమించు కోకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు. ఈ మేరకు వేమన విజ్ఞాన కేంద్రం లో పదికి పైగా విద్యార్థి సంఘాలు ప్రభుత్వం జారీ చేసిన జీవోలను రద్దు చేయాలంటూ శనివారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య వ్యవస్థను సర్వనాశనం చేస్తున్న కుటమి ప్రభుత్వానికి ఖబర్దార్ అంటూ హెచ్చరికలు జారీ చేశారు. ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం కాలరాయడం దుర్మార్గమన్నారు. విద్యార్థి సంఘం నాయకులపై విధించిన ఆంక్షలు తక్షణము ఎత్తివేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, విద్యార్థి సంఘాలపై ఆంక్షలు విధించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు అక్బర్ భగత్ రవి, ఏఐఎస్ఎఫ్ ప్రవీణ్, పిడిఎస్ఓ ప్రశాంతి, జిల్లా కార్యదర్శి లోకేష్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, బిసా రంజిత్, ఎన్ఎల్ఎస్ఏ అధ్యక్షులు సుందర్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి విష్ణు, వినయ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు శివ, బాలాజీ, కుమార్, యూనివర్సిటీ రాష్ట్ర కో కన్వీనర్ అశోక్ కుమార్, ఎన్ ఎల్ ఎస్ ఏ ప్రకాష్ లు పాల్గొన్నారు.

## నూతన యజ్ఞోప వేత ధారణ



**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం నందు శ్రావణ పౌర్ణమి సందర్భంగా శనివారం పలమనేరు గాండ్ల సేవా సంఘం ఆధ్వర్యంలో కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం నందు నూతన యజ్ఞోప వేత ధారణ చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా యజ్ఞోప వేత ధారణ చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గాండ్ల కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజేంద్ర, టి.కే షణ్ముగం, పట్టణ అధ్యక్షులు కుట్టి, మాజీ శివాలయం చైర్మన్ మురళీకృష్ణ, గణేష్, గాండ్ల కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని కుప్పం మున్సిపాలిటీలో శనివారం ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కుప్పం మున్సిపాలిటీ ఎన్ జీ ఓ హోమ్ లో అంతర్జాతీయ ఆదివాసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సురేష్ , మునిసిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ , సత్యేంద్ర శేఖర్, యూనిట్ ఇంచార్జ్ కన్నన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం, మాజీ ఎంపిటిసి ఉమాపతి నాయుడు ,ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రావణ పౌర్ణమి గరుడసేవ



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో శనివారం రాత్రి శ్రావణ పౌర్ణమి సందర్భంగా గరుడ వాహన సేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన మలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈ పౌర్ణమి గరుడ సేవ వార్షిక బ్రహ్మోత్సవాల్లో నిర్వహించే ప్రతిష్టాత్మక గరుడ సేవకు ముందు జరుగుతున్న కారణంగా టీటీడీ ఒక పరిశీలనాత్మక గరుడ సేవను నిర్వహించింది. టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి వివిధ విభాగాల అధికారులకు పలు సూచనలు చేశారు. బ్రహ్మోత్సవ గరుడ సేవలో వీలైనంత ఎక్కువ మంది భక్తులు వాహన సేవను తిలకించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, బోర్డు సభ్యులు రంగశ్రీ, దివాకర్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి బాల వీరాంజనేయస్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో శ్రీవారిని ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అంంచగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రజలకు సంక్షేమం అంంచేలా శ్రీవారి ఆశీస్సులు ఉండా. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం సంక్షేమానికి పెద్ద పీఠ వేశాం.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వెల్ఫేర్ లకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుంచి రూ.310 కోట్ల నిధులు కేటాయించాం. రూ.100కోట్లతో కొత్త భవనాలు హాస్టల్ నిర్మాణాలు, స్వచ్ఛంధ్ర మిషన్‌లో భాగంగా రూ.51కోట్లతో టాయిలెట్ల నిర్మాణం చేపట్టాం.రూ. 143 కోట్లతో హాస్టల్స్ భవనాల మరమత్తులు చేయించాం. ఇంత పెద్ద మొత్తంలో ఏ ప్రభుత్వం చేయలేదు. రాజకీయం చేసే విధంగా వైసీపీ కుట్రలు చేస్తోంది.



హాస్టల్స్‌లో పిల్లలు నేలపై పడుకుంటున్నారని ముసకన్నీళ్లు వైసీపీ పెడుతోంది. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం పాలనలో మెరుగైన సౌకర్యాలు ఎందుకు చేయలేదు.గత పాలనకన్నా సౌకర్యాలు మెరుగుపరచడం నాణ్యమైన బియ్యాన్ని విద్యార్థులకు అంస్త పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు. పెద్ద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పన దిశగా అడుగులు.

# పల్మనరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు కృషి చేస్తా

### డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి క్రైమ్ మేజర్‌న్యూస్:** తిరుపతిలో స్విమ్స్, అరవింద్ ఐ హాస్పిటల్, టాటా క్యాన్సర్ ఆస్పత్రి తరహాలో తిరుపతిలో ఫల్మనరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ హామీ ఇచ్చారు. శనివారం తిరుపతిలో జరిగిన పల్మనరీ సదస్సులో రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లి తిరుపతిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసేలా మంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ సదస్సులో డాక్టర్ ప్రేమానంద్ డాక్టర్ సుబ్బారావు డాక్టర్ శ్రీహరి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంలు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌కు సత్కరించారు.




# 12న కాణిపాకం ఆలయంలో సంకటహర గణపతి వ్రతం

### సాయంత్రం బంగారు రథోత్సవం
### భక్తులు సద్వినియోగం చేసుకోవాలి
### ఆలయ ఈఓ పెంచల కిషోర్

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 12వ తేది మంగళవారం అత్యంత వైభవంగా ఉదయం.10 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు రెండు బ్యాచ్‌లుగా స్వామివారి ఆస్థాన మండపంలో నిర్వహించే సంకటహర గణపతి వ్రతంలో పలువురు భక్తులు పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకోవాలని ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ విజ్ఞప్తి చేశారు. అలాగే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు బంగారు రథోత్సవం వంటి కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని ఈ పూజలు నిర్వహించుకోవాలని వారు తెలిపారు. ఒక్కటికెట్ ధర 350 రూపాయలు ఒక్కటికెట్‌కు ఒకరు అనుమతిస్తామని వారు స్పష్టం చేశారు. సంకష్టహర చతుర్థి ప్రతి నెల పూర్ణమి తరువాత



వచ్చే చవితి రోజున భక్తులు సౌకర్యార్థం సంకట హర గణపతి వ్రతం నిర్వహించడం అనువాయితిగా మారిం. అందులో సంకట అనగా కష్టములు, హర అనగా నసింపచేయుట, చతుర్థి అనగా 4వ తిథి విఘ్నములకు అధిపతి అయిన గణపతికి ప్రీతికారమైన తిథి కావున పర్వదినాన్ని పురస్కరించుకొని విద్య, ఉద్యోగం, వ్యాపారం, వివాహం, ఆరోగ్యం తదితర విషయాలలో కల్గునటువంటి ఒడిదుడుకులను అధికమించటకు ఈసంకట హర గణపతి చతుర్థి వ్రతంను పురాణంలో మహర్షులు తెలియజేసియున్నారు. అటువంటి ఈవ్రతమును వినాయకడే స్వయంగా వెలిసిన కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిలో చేసుకొంటే విద్యార్థులకు విద్య, ధనార్థులకు ధనము, పుత్రార్థులకు పుత్రులు, మోక్షాదులకు మోక్షము, వ్యాపారిస్తులకు వ్యాపారం, ఉద్యోగ సమస్య ఉద్యోగం వంటి రెట్టింపు ఫలితములు కల్గును.కాబట్టి యావన్మా భక్తాదులందురూ కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి సన్నిలో నిర్వహించే సంకష్టహర చతుర్థి పర్వంనాన్ని పురస్కరించుకొని సంకట హర గణపతి పూజలో పలువురు భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ కోరారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| | |
|---|---|
| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని
కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| | |
|---|---|
| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం పట్టణ పరిధిలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని బ్రహ్మకుమారీ సోదరీమణులు, టిడిపి నాయకురాలు వసంతమ్మ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుకు, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ కు, కుప్పం మండల టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కదిరప్పకు, పట్టణ టిడిపి ట్రెజరర్ గిరిధర్ బాబుకు, యువ నాయకులు ప్రమోద్ కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ పరిధిలోని అక్క చెల్లెమ్మలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

## కృష్ణమూర్తి శెట్టి మృతికి పుంగనూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జి చల్లా రామచంద్ర రెడ్డి నివాళులు

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తులసిరామ్ శెట్టి తండ్రి కృష్ణమూర్తి శెట్టి మృతికి పుంగనూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జి చల్లా రామచంద్ర రెడ్డి నివాళులర్పించారు.రొంపిచెర్ల గ్రామపంచాయతీలో కృష్ణమూర్తి శెట్టి స్వగృహం వద్ద ఆయన భౌతిక కాయానికి సందర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కురబ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ,ఇబ్రహీం ఖాన్, రఫీ, చిన్న నాగరాజు,శ్రీపతి, హరిబాబు ,పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్యకర్తకు నివాళులు అర్పించిన నాయకులు

కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు తంబిగానిపల్లిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త శ్రీ ప్రసన్న పెద్ద పల్లి గంగమాంబ దేవస్థానంకు గెరిగె ఎత్తు పూజారి సుబ్రమణ్యం అకాల మరణం చెందారు.ఆయన పార్థివదేహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులు అర్పించి వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని బరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విస్తరణ కమిటీ సభ్యులు కె.ఎస్.రాజారాం,కుప్పం మున్సిపాలిటీ చేర్మన్ సెల్వరాజు, మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, మాజీ ఎంపిటిసి నాగేంద్ర కుమార్, చంద్రన్ అంజిలు పాల్గొన్నారు.



## పుత్తూరులో ద్రౌపతి దేవి మహా రథోత్సవం

**- వేలాది భక్తుల నడుమ రథప్రయాణం, పూలతో, దీపాలతో ఘన స్వాగతం**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో శ్రావణ మాస బ్రహ్మోత్సవాల భాగంగా శ్రీ ద్రౌపది దేవి సమేత శ్రీ ధర్మరాజుల తిరునాళ్ల మహా రథోత్సవం శనివారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ హాజరయ్యారు. ఉదయం ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం అనంతరం దేవి ఉత్సవ విగ్రహానికి మహా అలంకారం, మంగళహారతులు నిర్వహించారు. పూలమాలలు, పట్టుచీరలు, రత్నాభరణాలతో అలంకరించిన ఉత్సవ రథం భక్తుల దృష్టిని ఆకర్షించింది.

**మేళతాళాలు, నాదస్వర నినాదాల నడుమ రథయాత్ర**

మేళతాళాలు, నాదస్వర నినాదాల మధ్య భక్తులు రథాన్ని లాగుతూ పట్టణంలోని తిరువీధులలో ప్రదక్షిణ చేయించారు. మహిళలు తాళభజనలు, కోలాటాలు చేస్తూ, గృహాల ముందు దీపాలతో, పూలతో స్వాగతం పలికారు. పాండవుల ధర్మవిజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ రథోత్సవం మహాభారత కాలం నుండి వస్తున్న సంప్రదాయం అని







ఆలయ కమిటీ సభ్యులు వివరించారు.

**మహారథం పునర్నిర్మాణం, సేవా భావానికి నిదర్శనం**

మహారథం పునర్నిర్మాణదాత వసంత్ తరుణ్ కుమార్ (కైలాసపురం గ్రామం) కాగా, రథానికి వస్త్ర సమర్పణ బొల్లిని దివాకర్ నాయుడు (పుత్తూరు) అందించారు. రథోత్సవ ఉభయదారులు గోగినేని జనార్దన్ నాయుడు, గోగినేని సుమలత (పరమేశ్వర మంగళ గ్రామం) కాగా, కార్యక్రమానికి సహాయ సహకారాలు పుత్తూరు మరియు పరిసర ప్రాంతా కమ్మవారి అభ్యుదయ సంఘం అందించింది.

**రథముందర ఉభయదారులు, ఘటోత్కచ వాహనం ఆకర్షణ**

మహారథం ముందర ఉభయదారులుగా భాస్కర్ రత్నం వక్కపొడి (పుత్తూరు) సేవలందించారు. ఘటోత్కచ వాహనం రామ్టోల్ డ్రమ్స్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనిని మోహన్ గ్రూప్స్ (బళ్ళారి) అందించగా, ఆనంగి రవిబాబు ఉభయదారులుగా వ్యవహారించారు.

**సాయంత్రం మహా మంగళహారతి , ప్రసాద వితరణ**

సాయంత్రం రథం తిరిగి ఆలయానికి చేరగా మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ జరిగింది. పుత్తూరు, పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని ద్రౌపది అమ్మవారి కృపాకటాక్షం పొందారు.

## స్మార్ట్ మీటర్ల రద్దు కోసం 11న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### -పి.వెంకట రత్నం పిలుపు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వాలు బరితెగిస్తున్నాయని,వెంటనే వీటిని రద్దు చేయాలని ఈనెల 11వ తేదీన తిరుపతి ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండి కార్యాలయ వద్ద జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.వెంకట రత్నం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక నారాయణపురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో ధర్నా కు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అదానీ కంపెనీ రెండు కోట్ల మంది విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు.విద్యుత్ పంపిణీని అధానికి



కట్టబెట్టడానికి చేస్తున్న కుట్రలో భాగంగాకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.ఇకపై ప్రజలు ముందుగానే డబ్బు చెల్లించి కరెంటును కూడా రీఛార్జ్ చేసుకోవాల్సి వస్తుందని వివరించారు.ఈ విధానం వల్ల దేశంలో బడా కంపెనీలకు 23 లక్షల కోట్లు అడ్వాన్స్‌గా చేరుతాయన్నారు. సింగిల్ ఫేస్ కు రూ. 9000,త్రీ పేస్ కు రూ.17000 లను 93 నెలల్లో వాయిదాల పద్ధతిలో ప్రజల నుండి వసూలు చేయడం జరుగు తుందని తెలిపారు.వైర్లెస్ టెక్నాలజీ ద్వారా అదానీ కార్యాలయం నుండి మన ఇంటి మీటర్ను ఆపరేట్ చేయడం జరుగుతుందన్నారు.ఈ బిల్లుల్లో తప్పులకు సమాధానం చెప్పేవారు ఉండరని,10 సంవత్సరాల పాటు మీటర్ల నిర్వహణ కాంట్రాక్ట్ ను అదానీ కంపెనీకి అప్పగించడంతో విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణకు స్వీకరించినట్లు అయిందన్నారు.ఈ నేపథ్యంలో దీనికి వ్యతిరేకంగా ఆదాన్ని స్మార్ట్ మీటర్లు ఆపాలని, పెట్టిన మీటర్లను తొలగించాలని,ఇంధన సర్దుబాటు చార్జీల విధానమే తొలగించాలని, ఇప్పటివరకు వసూలు చేసిన సర్దుబాటు చార్జీలను ప్రజలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ11న జరిగే ఆందోళన కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోతిరుపతి నగర ఆటో వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి కుడుం విజయ్ కుమార్, అధ్యక్షుడు రాజగోపాల్, నాయకులు మునికుమార్,ఏపీ ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్టియు అనుబంధం) తిరుపతి నగర అధ్యక్షురాలు సుజాత,ఎ.లక్ష్మి తదతరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ లేదు గ్యారెంటీ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేసాడు

### పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్

**యాదమరి మేజర్‌న్యూస్:** బాబు షూరిటీకి లేదు గ్యారెంటీ అని , అబద్ధపు మోసపూరిత హామీలతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలని మోసగించి గద్దెనెక్కి నేడు మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసారని ప్రజలను వెన్నుపోటు పొడిచారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ చంద్రబాబు మేనిఫెస్టోని గుర్తుకు చేస్తూ అనే కార్యక్రమం శనివారం పూతలపట్టు నియోజకవర్గం లోని యాదమరి మండలంలో నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆవులంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ,ఎన్నికలలో హామీ ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు ఇవ్వకుండా ఆ షరతులను విధిస్తూ మోసపూరితంగా అవలంబిస్తున్న విధానాన్ని ఎండగట్టారు. జగనన్న పరిపాలనలో ప్రభుత్వం అందించినటువంటి



నవరత్నాలను, వివిధ సంక్షేమ పథకాలను ఏ విధంగా ప్రజలకు గడప వద్దకు అందించిన విధానమును ప్రజలకు వివరించి చంద్రబాబు చేస్తున్నటువంటి మోసపూరితమైన పరిపాలన వారికి తెలియజేసి మనమందరం కలిసికట్టుగా ప్రజలందరినీ చైతన్యం చేయవలసిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి , వైస్ ఎంపీపీ హరినారాయణారెడ్డి, మనోహర్ రెడ్డి , సురేష్ బాబు రవీంద్రబాబు, హరినాద్ రెడ్డి, దుర్వాసులు, కరుణాకర్ కోనాపల్లి మనోహర్ బాబు ,పయని యాదమూరి మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు అనుబంధం విభాగాలు నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఆర్.కె. రోజాకు అన్నయ్యల రాఖీ



**పుత్తూరు, మేజర్ న్యూస్:** రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ మంత్రి ఆర్.కె. రోజాకు ఆమె అన్నయ్యలు రాంప్రసాద్ రెడ్డి, కుమార్ స్వామి రెడ్డి రాఖీ కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ, "అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల అనుబంధం అనేది విడదీయలేని ఋణానుబంధం. ఇది అనురాగం, ఆప్యాయతలతో నిండిన అపూర్వ బంధం. సోదర సోదరీమణులు జీవితాంతం పరస్పరం అండగా నిలిచి సుఖసంతోషాలతో వర్ధిల్లాలి" అని ఆకాంక్షించారు.

## రక్షాబంధన్ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ - కోటేశ్వరబాబు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం ప్రముఖ సంఘ సేవకులు వెల్లంపాటి కోటేశ్వరరావు రక్షబంధన్ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షాబంధన్ అని ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు అన్నారు. పట్టణంలో ఎన్టీఆర్ నగర్ కాలనీ దేవరమిట్ట ప్రాంతానికి చెందిన పలువురు మహిళలకు రక్షాబంధన్ ను పురస్కరించుకుని చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కా చెల్లెళ్లందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు సోదరభావంతో మహిళలు కోటేశ్వరబాబుకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో సాలాపాక్షి నవీన్, కేశవ, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా శ్రావణ ఉపకర్మ

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రావణ ఉపకర్మ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 6.30 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ కృష్ణ స్వామివారిని కపిలతీర్థంలోని ఆళ్వార్‌తీర్థంకు ఊరేగింపుగా తీసుకువెళ్ళి, స్నపన తిరుమంజనం, హెూమం, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 4.30 గంటలకు శ్రీ భూ సమేత గోవిందరాజస్వామివారు ఆర్.ఎస్. మాడ వీధిలోని శ్రీ వైఖానసాచార్యులు ఆలయంలో ఆస్థానం నిర్వహించి, అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈఓఏవీ నారాయణ చౌదరి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శివుని సేవలో రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టరు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు శనివారం శ్రీ జ్ఞాన ప్రసన్నంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆలయానికి విచ్చేసిన ఎస్పీడికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. రుద్రాభిషేక పూజలో పాల్గొన్న ఆయన అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయ మండపంలో వేద పండితులు ఆశీర్వచనం, స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపండి



**దొరవారిసత్రం, మేజర్ న్యూస్ :** రానున్నది వర్షాకాలం గ్రామీణ ప్రాంతంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి ఎక్కడ పారిశుధ్యం లోపించకుండా చర్యలు చేపట్టి గ్రామీణ ప్రాంత ప్రజలను సీజనల్ వ్యాధుల నుండి కాపాడాల్సిన బాధ్యత మన అందరి పై ఉంది అంటూ ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ అన్నారు ఆమె శనివారం దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో పారిశుద్ధ్యం తో పాటు త్రాగునీటి సమస్య పై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు తెలియజేశారు. అనంతరం మండలంలోని పలు శాఖ అధికారులు వారి వారి శాఖల పనితీరుపై మరియు చేసిన పని గురించి రివ్యూ నిర్వహించారు. విద్య,ఆరోగ్యం, వ్యవసాయం, వైద్యం, ఉపాధి హామీ పని, పొదుపు, రెవెన్యూ, పశు వైద్య శాఖ, హౌసింగ్, మొదలగు శాఖ వారు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఆయా శాఖ అభివృద్ధి పథకాలను తెలియజేస్తూ వాటి పై అవగాహన కలిగించారు,ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శైలకుమారి,ఇన్చార్జి ఎంపీడీవో వీరకుమార్ మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య, ఏపిఎం ఉషా, ఏపీవో మునిరాజ్, హౌసింగ్ ఏఈ మోహన్ వ్యవసాయ శాఖ అధికారి కిరణ్మయి,కరెంటు లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజ్, మరియు మండలంలోని పలు శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## బండారుపల్లి గ్రామంలో అంకమ్మకు విశేష పూజలు

**ఏర్పేడు, మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో గ్రామ దేవత శ్రీ అంకమ్మకు రాఖీ పౌర్ణమి సందర్భంగా అమ్మవారిని అలంకరించి, అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామగిరి ఆడికృత్తిక పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆదిమూలం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు మండలం రామగిరి శ్రీ ముత్తు కుమారస్వామి ఆలయంలో ఈనెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఆడికృతిక మహెూత్సవాలు వైభవంగా జరగనుంది. ఇందుకు సంబంధించిన గోడపత్రికలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. 15వ తేదీ భరణి, 16వ తేదీ ఆడికృత్తిక, 17వ తేదీ రోహిణి తెప్పోత్సవాలు జరుగనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కిచెన్ కిట్లు పంపిణీ



**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గుడిపాల శాఖ కార్యదర్శి నంబిక్ రాజ్ ఆధ్వర్యంలో కిచెన్ కిట్లు, తార్పాలిన్‌లను శనివారం మండలంలోని పెరుమాళ కుప్పం ఎస్టీ కాలనీలో పంపిణీ చేశారు. కార్యదర్శి మాట్లాడుతూ ఇటీవల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గుడిసెల్లో నివసిస్తున్న వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 8 మంది కుటుంబాలకు కిచెన్ కిట్లు, తార్పాలిన్ పంపిణీ చేసినట్లు తెలిపారు. మరో 25 కుటుంబాలను గుర్తించడం జరిగిందని వారికి కూడా త్వరలోనే కిట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. వర్షాలకు ఇల్లు దెబ్బ తినడం, కూలిపోవడం వంటివి జరిగితే రెడ్ క్రాస్ దృష్టికి తీసుకొస్తే దాతల సహాయంతో సహకారం అందిస్తామని తెలిపారు. గుడిపాల మండలంలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింతగా పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు ప్రభుదాస్, గురు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక స్వామి కుంబాభిషేక మహెూత్సవం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం సిఆర్ కండ్రిగ గ్రామంలో నూతనంగా నిర్మించిన వినాయక స్వామి ఆలయ కుంభాభిషేక మహెూత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోత్సవాల మధ్య భక్తి శ్రద్ధలతో కుంభాభిషేకం వైభవంగా జరిగిందని ఆలయ ధర్మకర్త ఎం.రామయ్య తెలిపారు. విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆలయం వద్ద ఉంచి పూజలు చేశారు. భక్తులు హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## అణగారిన వర్గాలకు రాజ్యాధికారంలోకి రావాలి



**నగరి, మేజర్‌న్యూస్:** స్మార్ట్ మీటర్లపై దేశ వ్యాప్తంగా ఉద్యమం కమ్యూనిస్టు పార్టీని గ్రామీణ స్థాయి నుండి బలోపేతం సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులలో అణగారిన వర్గాలు రాజ్యాధికారం లోకి రావాలని కోరారు. పల్లకీలు మోసేదానికి కార్యకర్తలుగా మిగిలి పోకుండా చట్ట సభలోకి వెళ్లేందుకు ప్రయత్నం చేయాలి అని పిలుపునిచ్చారు. చిత్తూరు జిల్లా సిపిఐ 24వ మహాసభలు నగరిలో ప్రారంభం అయ్యాయి. ఓం శక్తి గుడి నుండి బస్టాండ్ వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో రెడ్ షర్ట్ వాలంటీర్లు కవాతు, కళాకారుల ఆట పాట, కోలాట బృందాలు, ఇతర నృత్య రూపాలు పుర ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రదర్శనలో కార్యకర్తలు చేసిన నినాదాలు హెూరెత్తించాయి. వంద సంవత్సరాల సిపిఐ చరిత్ర పోరాటాల ఫలితాలతో రూపొందించిన బ్యానర్లు, కటౌట్‌లు ప్రజలను ఆలోచింపజేశాయి. అనంతరం బస్టాండ్ వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజన్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కే నారాయణ మాట్లాడుతూ పరిశ్రమలు బాగా ఉండాలి అందులో పనిచేస్తున్న కార్మికులు కూడా బాగుండాలి అని పోరాటం చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. సంపన్న వర్గాలు మరింత సంపన్నులుగా మారుతున్నారు. పేదలు మరింత పేదలుగా మారుతున్నారు అన్నారు. నగరి ముఖ ద్వారంగా మైన్స్ తరలిస్తున్నారన్నారు. వీటిని కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటాం అన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో అదానీ కంపెనీకి దోచి పెట్టీ పేదలపై పెను భారం మోపుతున్నారు అన్నారు. స్మార్ట్ మీటర్లను మీటర్లు పగుల గొట్టమని పిలుపునిచ్చారు. నాడు లోకేష్ స్మార్ట్ మీటర్లు పగుల గొట్టాలనీ చెప్పిన లోకేష్ నేడు అదే మీటర్లను బిగించాలి అని చెప్పడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివారెడ్డి, తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి, చిత్తూరు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ టి జనార్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోదండయ్య, గోపీనాథ్, దాసరి చంద్ర, మణి, ప్రేమ, విజయ గౌరీ, రమాదేవి, సత్యమూర్తి, కుమారి, నగరి పార్టీ నాయకులు వేలన్, మురళి, భాష పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ గుర్రప్ప, రాష్ట్ర గాయకులు చారులత, జె నాగరాజు, హరిబాబు, డప్పుసూరి నాగభూషణం, ఇతర కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు సభితలను ఉత్తేజపరుస్తూ ఆలోచింపజేశాయి.